




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

శుక్రవారం 27 మార్చి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


## ఘోర బస్సు ప్రమాదం

- 14 మంది ప్రయాణికులు సజీవదహనం
- ఏపీలోని మార్కాపురంలో ప్రైవేట్ బస్సు దగ్ధం
- 14 మంది సజీవదహనం
- ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ఉన్నారని సమాచారం
- హరికృష్ణ ట్రావెల్స్ బస్సుగా గుర్తించిన అధికారులు



హైదరాబాద్

ఏపీలోని మార్కాపురం జిల్లాలో టిప్పర్‌ను ఢీకొని ప్రైవేట్ బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో 14 మంది సజీవ దహనమవ్వగా, 28 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 41 మంది ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రైవేటు బస్సు హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినది గుర్తించారు. ఈ ప్రమాదంలో కోరుట్ల, జగిత్యాల ప్రాంతానికి చెందిన నలుగురు ఉన్నట్లు సమాచారం. జీవనోపాధి కోసం ఆంధ్రా ప్రాంతానికి చెందిన సుతారీలు, కార్మికులు వచ్చి ఇక్కడ గృహ నిర్మాణ పనులు చేస్తుంటారు. ఏపీలోని కనిగిరి, పామూరు వాసులు ఉన్నట్లు తెలిసింది. 3 అగ్నిమాపక యంత్రాలతో పోలీసులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. - మిగతా3లో



## మహిళా కోటాలో సవరణలకు అంత తొందరెందుకు?

- ఎన్నికల తర్వాత అఖిలపక్ష భేటీని నిర్వహించాలి
- కేంద్రం ఎందుకు తొందరపడుతోందో అర్థం కావట్లేదు
- నారీ శక్తి చట్టం అమలులో జాప్యం జరగకూడదు
- సవరణలపై ఏప్రిల్ తర్వాతే అఖిలపక్ష భేటీ జరగాలి
- కేంద్ర మంత్రి రిజిజుకు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే లేఖ

## భూ సంబంధిత సేవలన్నీ

# ఒకే చోట

- ఏప్రిల్ 2 నుంచి 'ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్'
- ఇకపై ఒక్క క్లిక్‌తో సమగ్ర భూ వివరాలు
- ధరణి సమస్యల పరిష్కార లక్ష్యంతో భూ భారతి ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- తొలి దశలో 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్న మంత్రి పొంగులేటి
- పైలట్ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ప్రభుత్వం



హైదరాబాద్

ఏప్రిల్ 2 నుంచి ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తొలుత నారాయణపేట జిల్లా కోస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయంలో రెవిన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలతో పాటు ఎన్?ఐసీ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ధరణి పోర్టల్‌లోని చిక్కుముడులను విప్పేందుకు ప్రభుత్వం భూభారతి పోర్టల్ రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ, సర్వే, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చిన పోర్టల్ అని తెలిపారు. ఇది భూలావాదేవీ వివరాలు - మిగతా3లో



## రాహుల్ గాంధీకి ప్రాంతీయ నాయకుడికి ఉన్నంత అవగాహన కూడా లేదు

- కేరళలో ముదురుతున్న అధికార, విపక్షాల మాటల యుద్ధం
- 'రాహుల్ గాంధీకి సాధారణ నాయకుడికి ఉండాల్సిన అవగాహన కూడా లేదు
- ఏ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ఇష్టపడరు'
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యలు?

## గత సర్కార్ తప్పిదాలను

# సరిచేస్తున్నాం

- రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆరోగ్య శ్రీ బకాయిలపై స్పందించిన సీఎం
- ఇప్పటి వరకు రూ.2408 కోట్లు చెల్లించాలని ప్రకటన
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం
- పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతీ కుటుంబానికి జీవిత బీమా సౌకర్యం కల్పిస్తాం
- మెడికల్ కాలేజీలకు ఆరోగ్యశ్రీ అనుసంధానం చెస్తే ప్రజలకు మెరుగైన సేవలు



హైదరాబాద్

రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు గత ప్రభుత్వం నుంచి వచ్చాయన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నెలకు రూ.52 కోట్ల ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ప్రతీనెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు రూ.2408.51 కోట్లు తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు బకాయిలు చెల్లించామని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. గత ప్రభుత్వం రూ.600.27 కోట్లు బకాయిలు పెట్టిందని, అందులో ప్రభుత్వం ఆస్పత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. పేదల వైద్యానికి ప్రజా ప్రభుత్వం - మిగతా3లో



## ఐసోలేషన్‌లో ఉంటే

# పెట్టుబడులు రావు

- దావోస్ ఒప్పందాలతో రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
- దావోస్ పెట్టుబడులపై అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం
- పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటన
- రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్

దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై విపక్షాల విమర్శలకు అసెంబ్లీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే ఓర్వలేక విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేస్తున్న ఈ తప్పుడు ప్రచారం రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని హితవు పలికారు. తన శాఖల్లో పూర్తి పారదర్శకతకు కట్టుబడి ఉన్నానని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తానని చెప్పారు. - మిగతా3లో



## పెట్రో వాత షురూ!

- పెట్రోలు రూ. 5 , డీజిల్ రూ. 3 పెంపు
- భారీగా పెరిగిన ముడిచమురు ధరలు
- దేశంలో పెట్రోలు బంకుల వద్ద భారీగా రద్దీ
- ఆందోళన అవసరం లేదని కేంద్రం పదే పదే స్పష్టత


## దౌత్యంలో మోదీ ప్రభుత్వం ఘోర వైఫల్యం

- పశ్చిమాసియా యుద్ధంలో పాక్ మధ్యవర్తిత్వంపై కాంగ్రెస్ ఫైర్
- పశ్చిమాసియా యుద్ధం విషయంలో భారత దౌత్యంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్



## ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై సీఎం ఆరా

- కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలి
- కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలి



## రహస్య పొత్తులు- రాజకీయ ఎత్తులు

- కేరళలో పొలిటికల్ హీట్.. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ఆరోపణాస్త్రాలు!
- సీపీఎం సీజేపీగా మారిపోయిందన్న రాహుల్
- బీజేపీతో సీపీఎం రహస్య డీల్ కుదుర్చుకుందని ఆరోపణ
- కాంగ్రెస్-ముస్లిం లీగ్-బీజేపీ కలిసి పనిచేస్తాయ్

### క్రాస్ ఓటింగ్‌కు సీపీఎం, బీజేపీ ప్లాన్



# గత సర్కార్ తప్పిదాలను సరిచేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించక పోవడంతో పేదల వైద్యంపై ప్రభావం పడుతోందన్న ప్రచారంలో నిజం లేదని సీఎం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నెలకు రూ.52 కోట్ల ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ప్రతీనెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం**

గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందని సీఎం ఆరోపించారు. రూ.2046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని, టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లట్లేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచామని, టీచింగ్ కాలేజీల నిర్వహణ, గ్రూప్ 1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువచ్చామని వివరించారు.

**సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తాం**

విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను తమ ప్రభుత్వం ఉపయోగించుకోవాలని ఆలోచిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా



ఆస్పత్రి నిర్మిస్తున్నామని, ఉస్మానియా ఆస్పత్రి పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రతిరోజు మెడికల్, హెల్త్ విభాగాల్లో సవాళ్లు ఎదురవుతాయని, తమ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు.

**అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తాం**

విద్యా, పేదల వైద్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. భవిష్యతులో వైద్యశాఖలో సంస్కరణలు తీసుకురాబోతున్నామని, సభలో సభ్యులు ఇచ్చే సలహాలను స్వీకరిస్తామని, విద్య అందుబాటులో ఉన్నా నాణ్యమైన విద్య లేదని పేర్కొన్నారు. పేదల విద్య, వైద్యం విషయంలో ఒక్క రూపాయి కూడా కోత విధించమని, అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు.

"రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు గత ప్రభుత్వం నుంచి వచ్చాయి. ఆ భారాన్ని మోస్తూనే రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. గత ప్రభుత్వం నుంచి మాకు వారసత్వంగా వచ్చిన భారం రూ.600.27 కోట్లు. అందులో ప్రభుత్వం ఆస్పత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇప్పటివరకు రూ.2408.51 కోట్లు మన ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు చెల్లించాం. ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించాం. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చాం. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి జరిగింది. సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎలా దుర్వినియోగం జరిగిందో విచారణ జరుగుతోంది" – రేవంత్ రెడ్డి, సీఎం

# ఘోర బస్సు ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి



బస్సు, టిప్పర్ లారీ పూర్తిగా కాలిపోయాయి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

**రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా**

మార్కాపురం బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఆంధ్రప్రదేశ్?లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బాధితులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్?గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ఇవ్వనున్నట్లు మోదీ స్పష్టం చేశారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్–ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆయన అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై సమాచారం తెలుసుకున్నారు.

హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి బయలుదేరి నెల్లూరుకు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**విచారం వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్**

బస్సు ప్రమాదంపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు మృతి చెందడం తీవ్రంగా కలచి వేసిందని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

బస్సు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్? రెడ్డి స్పందించారు. ప్రమాదంలో పలువురు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనా స్థలిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆరా తీస్తున్నారు. క్షతగాత్రులను తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. దీంతో సహాయక చర్యలను అధికారులు ముమ్మరం చేస్తున్నారు.

**ప్రమాదంలో మృతి చెందిన వారు**

అంబటి అనిల్ (26), కుమారుడు అంబటి లియో (5 నెలలు), బండారి పద్మ (28), ముత్తంగి వెంకటేశ్వర్లు (45), తమ్మశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, ఉప్పు రమాదేవి, పొదిలి మహేంద్ర, ఎన్.ప్రభావతి (36), కత్తి జయరాములు, ఆత్మకోరు చిన్న, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతి

**అసలు ఏం జరిగిందంటే?**

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి ఏపీలోని పామూరుకు వెళ్తోంది. ఈ క్రమంలో ఏపీలోని మార్కాపురం జిల్లా పలకల క్వారీల వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగి మొత్తం కాలిపోయింది. ఇందులో 14 మంది సజీవ దహనమయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. మంటలు చెలరేగడంతో అది గమనించిన 10 మంది ప్రయాణికులు హుటాహుటిన బస్సు నుంచి కిందకు దిగిపోయారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో 28 మందికి గాయాలు కాగా వారిని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ప్రయాణికులు కనిగిరి, పామూరు, కలిగిరి, వింజమూరు వాసులుగా గుర్తించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నెం:ూా=20ఙ0487గా గుర్తించారు. టిప్పర్ చీమకుర్తి నుంచి కంకర్ లోడ్‌తో మార్కాపురం వైపు వెళ్తోంది.

# ఇవాళే కవిత పార్టీ ప్రకటన



**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. శ్రీరామనవమి సందర్భంగా పార్టీకి సంబంధించి ఆమె ప్రకటన చేయనున్నారని సంబం ధిత వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ పేరును ఇప్పటికే తెలంగాణ ప్రజా జాగృతి అని ప్రకటించగా.. ఆ రోజునే జెండా, అజెండా విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీ నమోదు కోసం.. ఈసీకి దరఖాస్తు చేసుకున్న కవిత.. త్వరలోనే దాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చేందుకు ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు.తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త పార్టీ అవతరించనుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన కల్వకుంట్ల కవిత .. తెలంగాణ జాగృతి పేరుతో కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కొత్త పార్టీని పెట్టనున్నట్లు ఇప్పటికే స్వయంగా ప్రకటించిన కల్వకుంట్ల కవిత.. దానికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రకటించారు. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్‌చిట్ వచ్చిన తర్వాత కూడా పార్టీ ఏర్పాటుపై ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ఆ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘానికి.. తమ తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ నమోదు కోసం అప్లై చేసుకున్న కవిత.. ఈ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే త్వరలోనే పార్టీ ప్రకటన ఉంటుందని కవిత, ఆమె సన్నిహిత వర్గాలు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీరామనవమి రోజున కల్వకుంట్ల కవిత కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు తాజాగా సమాచారం అందుతోంది. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటలకు కల్వకుంట్ల కవిత.. తన కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారని సంబంధిత వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. తన పార్టీకి తెలంగాణ ప్రజా జాగృతి అనే పేరును కవిత ఖరారు చేశారు. త్వరలోనే పార్టీ నమోదు ప్రక్రియ పూర్తి కానుండటంతో అధికారికంగా ప్రకటించాలని కవిత నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.మరోవైపు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను సిద్దిపేట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ఇప్పటికే ఓ ఇంటర్వ్యూలో కవిత తన మనసులోని మాటను వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే తన మెట్టినిల్లు అయిన సిద్దిపేట నుంచే తన పార్టీ జెండా, గుర్తు, విధివిధానాలను కవిత వెల్లడించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.గాంధీజీ సర్వోదయ సిద్ధాంతం ప్రకారం.. సామాజిక తెలంగాణ సాధించడమే లక్ష్యంగా తమ పార్టీ పని చేయనున్నట్లు కవిత ఇప్పటికే ప్రకటించారు. ఇక తెలంగాణ యువతకు, ఉద్యమకారులకు తాను పెట్టబోయే పార్టీలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కూడా కవిత వెల్లడించారు. అదే సమయంలో పార్టీని పెట్టే రోజునే.. కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

## భూ సంబంధిత సేవలన్నీ ఒకే చోట

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా కనిపించేలా పారదర్శక వ్యవస్థగా పేర్కొన్నారు. ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు వివరించారు. నక్షాలు లేని 5 గ్రామాల్లో రీసర్వే చేసి భూధార్ నంబర్లు ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జతచేయడం ఈ మండలాల్లో అమలు చేస్తున్నట వివరించారు.రిజిస్ట్రేషన్ నుంచి మ్యూటేషన్ వరకు అన్ని సేవలు ఒకే వేదికపై లభించనున్నాయన్నారు. పైలట్ దశ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతులకు సులభతర సేవలు, భూవివాదాల పరిష్కారం దిశగా ఇది కీలక అడుగుగా ప్రభుత్వం చెబుతోంది.

**భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే :**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ (కార్డ్) ద్వారా అందించే సేవలన్నీ కొత్త భూభారతి పోర్టల్ నుంచే అవకాశం ఉంటుంది.

స్థిరాస్తులకు సంబంధించిన స్లాట్ నమోదు, ఈసీ(ఎన్‌కంబ్‌రెన్స్ సర్టిఫికెట్) పొందడం, సర్టిఫైడ్ డాక్యుమెంట్లు లాంటివి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఏదైనా ఆస్తికి సంబంధించి సర్వే మ్యాప్ కావాలంటే నేరుగా భూ భారతి పోర్టల్?ను ఆశ్రయించవచ్చు

నిషేధిత జాబితాలోని 22ఏ(ప్రభుత్వ భూములు) రిజిస్ట్రేషన్లు కాకుండా అరికట్టేందుకు వీలు కలుగుతుంది.

భూముల సర్వే, సరిహద్దు వివాదాలపై స్పష్టత వచ్చే అవకాశం.

అటవీ, రెవెన్యూ, వక్ఫ్ , ఎండోమెంట్ తదితర ప్రభుత్వ భూములతో సరిహద్దు సమస్యల వివరాలూ ఈ పోర్టల్‌లో పొందవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ స్కీమ్?లకు కూడా ఇది ఉపయోగపడనుంది.

బ్యాంకు లోన్‌లు, తాకట్టు, వ్యవసాయ సంబంధిత అవసరాలకు యాజమాన్య హక్కుల పరిశీలన ఈ పోర్టల్ ద్వారా జరిగే అవకాశం ఉంది.

పూర్తిస్థాయి పోర్టల్‌తో ఇంతవరకు వేర్వేరుగా అమలు అవుతున్న భూముల అన్ని సేవలు ఒకే పోర్టల్ ద్వారా లభ్యం కానున్నాయి.

సాగుభూమి సమాచారం, వ్యవసాయేతర భూమి, భూ సర్వే, మీ భూమి ఎవరి పేరు మీద ఉంది తదితర విషయాలు తెలియాలంటే ఇకపై రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.

## ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావు

-మొదటిపేజీ తరువాయి

ఎంవోయూలు, పెట్టుబడులు, కంపెనీలపై వైట్ పేపర్ విడుదలకు సిద్ధమని, అవసరమైతే షార్ట్ డిస్కషన్‌కు కూడా వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు వరల్డ్ ఎకానమిక్ ఫోరం వంటి వేదికలు రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో కీలకమని వివరించారు. ప్రపంచంతో అనుసంధానం లేకుండా ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావని, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వివరించినప్పుడే పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారని అన్నారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

ఎంవోయూలు కుదుర్చుకోవడం మాత్రమే కాకుండా, అవి గ్రౌండింగ్ కావడానికి సమయం పడుతుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంపై అవగాహన లేకుండా కొందరు సభ్యులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అయితే ప్రతి ఎంవోయూను భూమిపై అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, తమ నిబద్ధతపై ఎలాంటి సందేహం అవసరం లేదని స్పష్టం చేశారు. టైర్–2, టైర్–3 పట్టణాల్లో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి చెప్పారు. పదేళ్ల తర్వాత ఎంఎస్ఎంఈ పాలసీ తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. 'టీ–ఫైబర్' ద్వారా లాస్ట్ మైల్ కనెక్టివిటీని దేశానికి ఆదర్శంగా నిలిపామని, రాష్ట్రంలోని రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని వివరించారు.

**68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయి**

రాష్ట్రానికి మొత్తం రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్? బాబు వెల్లడించారు. దావోస్ పర్యటనల్లో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకోగా, వీటి ద్వారా 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభించాయని అన్నారు. 2024 దావోస్‌లో 18 ఎంవోయూల ద్వారా రూ.40,232 కోట్ల పెట్టుబడులు, 2025 దావోస్‌లో 26 ఎంవోయూల ద్వారా రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వివరించారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూములు కేటాయించగా, దీనివల్ల ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూములను గుర్తించినట్లు వెల్లడించారు. నిజామాబాద్ ఐటీ టవర్‌లో 11 కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, 681 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ టవర్‌లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. "పెట్టుబడి ప్రకటనల కింద 68,150 మందికి ఉపాధి లభించటానికి సంకల్పిస్తాయి. వైట్ పేపర్ ద్వారా రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి, ఎన్ని రాలేదు, ఎన్ని పక్కన పెట్టారు. అసత్య ప్రచారాలు చేశారు. అన్నీ ఇస్తాం. రాష్ట్రంలో త్వరలోనే స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ ప్రారంభం కాబోతుంది. ముఖ్యమంత్రి చొరవ వల్ల కేంద్రమంత్రి కుమారస్వామి వచ్చి దీనిపై వివరాలు చెబుతారు. టీ–ఫైబర్ ద్వారా లాస్ట్ మైల్ కనెక్టివిటీని దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఇప్పుడు అన్నీ రాష్ట్రాల్లో ఈ విధానం చేయబోతున్నారు. తెలంగాణలోని రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం అందిస్తున్నాం"

## ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై సీఎం ఆరా



**హైదరాబాద్:** ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు గురువారం(మార్చి 26వ తేదీ) ఎంఎంటీఎస్‌పై సీఎం సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా అధికారులకు అనేక సూచనలు చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని సూచించిన సీఎం.. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని ఈ మేరకు సీఎం పేర్కొన్నారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని.. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలన్నారు.

# ఐటిసి పరిశ్రమ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్లు, బల్దియాకు ఆటోల పంపిణీ







**బొల్లారం మార్చ్ 26( అక్షర రేఖ న్యూస్)**పరిశ్రమలు తమ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధుల ద్వారా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి మరింత సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం అమీన్ పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలో ఐటీసీ పరిశ్రమ సౌజన్యంతో 32 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన కంప్యూటర్లు, చెత్త సేకరణ ఆటోలు, త్రీ చక్ర సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొల్లారం పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలకు 15 కంప్యూటర్లు, రెండు ప్రింటర్లు, బొల్లారం మున్సిపల్ విభాగానికి 8 చెత్త సేకరణ ఆటోలు, దివ్యాంగుల కోసం 3 త్రి చక్ర సైకిళ్లను లను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీసీ కంపెనీ తన సామాజిక బాధ్యతలో భాగంగా పాఠశాలల అభివృద్ధికి, బొల్లారం డివిజన్ పరిధిలో పారిశుధ్యం పెంపొందించేందుకు సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని అభివృద్ధి పనులకు నియోజకవర్గంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పరిశ్రమల సహకారంతో సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సుసాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నామని.. ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సిఐ రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,లక్ష్మా రెడ్డి,ఐటీసీ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ప్లాంట్ హెడ్ సుబ్రహ్మణ్యం, మాజీ ప్రజాప్రతినిధులు వేణుపాల్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, బీరప్ప యాదవ్, సతీష్,రత్నం, కృష్ణ, బీసీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణోత్సవం

-ఎమ్మెల్యే జిఎంఆర్, ఎంపీ రఘునందన్‌కు ఆహ్వానం

-మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల మున్సిపల్ మార్చ్ 26 (అక్షర రేఖ న్యూస్)**మండల కేంద్రమైన గుమ్మడిదల మున్సిపాలిటీలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కల్యాణ రామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. నేడు ( శుక్రవారం ) జరిగే ఈ వేడుకలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావులను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కల్యాణోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు. లోకక్షేమం కోసం నిర్వహించే ఈ పవిత్ర కార్యానికి హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పడమటి లక్ష్మారెడ్డి, వెంకట్రాం రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# గత బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం ఆలయాన్ని పట్టించుకోలేదు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** నేలకొండపల్లిలో పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.. ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేలకొండపల్లి వాసి రామదాసు భద్రాచలం లో ఎన్నో కష్టాలు పడి రామాలయం నిర్మించారన్నారు. .గత ప్రభుత్వం భద్రాచలం ఆలయాన్ని పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు,ప్రజల కోరిక మేరకు విడతల వారీగా 560 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నారని పేర్కొన్నారు. .కేటీఆర్, కవిత లాంటి వాళ్లు ఖమ్మం వచ్చి అవాకులు చెవాకులు పేలుతున్నరని ఆయన మండిపడ్డారు. .గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉండి వారు చేయని పనులు ముగ్గురు మంత్రులు చేసి చూపిస్తున్నరన్నారు.జాతీయ రహదారులు, సాగు నీటి ప్రాజెక్టులు, విద్యారంగంలో, వైద్య రంగం లో ఖమ్మం జిల్లాను ముందుకు తీసుకుపోతున్నరని ఆయన చెప్పారు..పది సంవత్సరాల దీ=నా పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం లో పేదలకు రేషన్ కార్డులు ఇచ్చి సన్నబియ్యం ఇస్తున్నామని ఆయన వెల్లడించారు..ా ౦తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు..దీ=నా పది సంవత్సరాల్లో చేయలేని పనులు కాంగ్రెస్ చేస్తుందని ఆ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని ఆయన విమర్శించారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటారని ఆయన స్పష్టం చేశారు..

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ మార్చి 26 వైరా** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపాచంద్ర కళ మురళీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని ఆమె ఆకాంక్షించారు.

## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు మరియు కమిషనర్ యండి ఆయాజ్ గార్ల అధ్యక్షతన పాలకవర్గ అత్యవసర సమెవేశం..

32 అంశాలు ఆమోదించిన పాలకవర్గం..




**లిజమ్మికుంట మార్చి 26(అక్షర రేఖ)** జమ్మికుంట : జమ్మికుంట మున్సిపాలిటీ పా లకవర్గం అత్యవసర సమావేశం కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ప్రవేశపెట్టిన వేసవి కాలంలో నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు బోర్ ల రిపేర్, వాటర్ ట్యాంక్ ల ఏర్పాటు, పారిశుధ్య, వాటర్ సప్లై , ఆఫీస్ సిబ్బంది 2026-27 ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపు, అన్ని పార్క లలో లైటింగ్ ఏర్పాటు , స్ట్రీట్ లైట్స్ కోనోగోలు , హమాలి సంఘశీ కార్మికులకు టాయిలెట్ బ్లాక్ ఏర్పాటు చేయుట వంటి 32 అంశాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు వార్డుకు ఇద్దరు కాకుండా మూడు వార్డుల కార్మికులను ఒకే సారి గ్యాంగ్ వర్క్ కేటాయించి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లి, వార్డులలో పేరుకుపోయిన ప్రతి సమస్యను పాలకవర్గం సమక్షంలో పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ ఎ డి అహ్మద్ , మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ. రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్ కుమార్, దీపిక ,సీనియర్ అసిస్టెంట్ వాణి, ఆర్ ఐ భాస్కర్ ఎస్ ఐ మహేష్ , మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు..

## భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్ గా రంగా జనార్ధన్ రావు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ మార్చి 26 వైరా** భద్రాచలం రామాలయం ట్రస్ట్ బోర్డు ఉత్సవా కమిటీ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా వైరా కి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు రంగా జనార్దన్ రావు ను నియమించారు. ఈ సందర్భంగా రంగా జనార్దన్ రావు నా మీద నమ్మకంతో భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి దేవాలయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కి , మరియు జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ కి ,మాజీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బాలికల పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్





**(దిలీప్) గారు.లిజమ్మికుంట మార్చి 26 (అక్షర రేఖ)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న సైన్స్ ప్రాజెక్టులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ గారు మాట్లాడుతూ వారి ప్రతిభను అభినందించారు భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో మరింత ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థినీ విద్యార్థులను వారి తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు పాఠశాల అభివృద్ధికి మున్సిపల్ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళల అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొలుగూరి సురేష్,ప్రధానోపాధ్యాలు, సుధాకర్,అధ్యాపకులు మరియు కందాల రాము, గడ్డం దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి,

కార్యదర్శి కుమ్మరి శంకర్ పిలుపు



**గట్టుప్పల్ మార్చి 26 అక్షర రేఖ** గట్టుప్పల్ మండలం, తేరట్ పల్లి గ్రామంలో గురువారం ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కార్యదర్శి కుమ్మరి శంకర్ పాల్గొని మాట్లాడారు. వారు తెలిపారు నల్లగొండ పట్టణ కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జిల్లా 8వ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజానాట్యమండలి దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి వేదికగా నిలుస్తూ, “కలకలం కోసం కాదు కల ప్రగతి కోసం” అనే నినాదంతో ముందుకు సాగుతుందని అన్నారు. వీధి నాటకాన్ని పోరాట ఆయుధంగా మలుచుకొని ప్రజల్లో చైతన్యం నింపడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.దసాహితీవేత్త సినారె చెప్పినట్లుగా “నీటికి చలనం ఉంటేనే వరద వస్తుంది, నిప్పుకు జ్వలనం ఉంటేనే మంట వ్యాపిస్తుంది” అని ఉదహరిస్తూ, సమాజ అభివృద్ధికి చైతన్యం అత్యవసరమని అన్నారు. ప్రకృతి నుంచి సమాజం వరకు ప్రతి దానికి చైతన్యమే పురోగమనానికి మూలమని తెలిపారు. 82 ఏళ్లుగా ప్రజల జీవితంలో భాగమై, ప్రజా శ్రామిక వర్గాల నుంచి పుట్టిన జానపద కళలను ముందుకు తీసుకెళ్తున్న ప్రజానాట్యమండలి, ప్రపంచీకరణ ప్రభావంతో ఆ కళలు నిర్వీర్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ సంబంధాలు, కుటుంబ వ్యవస్థలు కూడా క్రమంగా మారుతున్నాయని అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కలిగిన నల్లగొండ జిల్లాలో ఈ మహాసభలను సాంస్కృతిక ఉత్సవాలుగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యుదయవాదులు, మేధావులు, ప్రజలు, కళాకారులు అందరూ పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొట్ట శివకుమార్, ప్రజానాట్యమండలి నాయకులు కొల్లూరు శ్రీశైలం, వైల నరసింహ, రాములు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చీకటి మాఫియాకి రాజముద్రలేని రారాజులు

# నిబంధనలకు చెక్ లేకుండా ఇటుక బట్టీల దందా







**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** ఖమ్మం రూరల్ మండల వ్యాప్తంగా ఇటుకల తయారీ వ్యాపారం నియంత్రణ లేకుండా విస్తరిస్తూ, "చీకటి మాఫియా"లా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు ఎలాంటి పట్టింపూ లేకుండా వ్యాపారస్తులు వ్యవసాయ భూముల్లోనే ఇటుక బట్టీలను నిర్వహిస్తూ, ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలిగించడమే కాకుండా కార్మికుల హక్కులను కూడా తుంచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలు పక్కనబెట్టి వ్యాపారం ఇటుకల తయారీకి వ్యవసాయ భూమిని పరిశ్రమల కోసం మార్పిడి చేయడం తప్పనిసరి. అలాగే గనుల శాఖ, రెవెన్యూ శాఖ, కార్మిక శాఖ అనుమతులు తీసుకోవాలి. కార్మికులకు గుర్తింపు కార్డులు, బీమా సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. అయితే ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం, ఎంవీ పాలెం, ఆరెంపుల, పొన్నెకల్లు ప్రాంతాల్లో ఇవేమీ పాటించకుండా అక్రమంగా బట్టీలు నడుస్తున్నాయి. రెవెన్యూ అనుమతులు లేకుండా మట్టి తవ్వకం, గనుల అనుమతులు లేకుండా మట్టి రవాణా జరుగుతుండగా, విద్యుత్‌ను కూడా అక్రమంగా వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఙ బట్టీల్లో బందీలుగా చిన్నారులు ఈ ఇటుక బట్టీల్లో అత్యంత బాధాకర అంశం బాల కార్మిక వ్యవస్థ. ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కూలీలు తమ కుటుంబాలతో కలిసి ఇక్కడ పని చేస్తున్నారు. సుమారు 1520 కుటుంబాలు ఒక్కో బట్టీలో పనిచేస్తున్నట్లు సమాచారం. చిన్న పిల్లలు కూడా చదువు మానేసి ఇటుకల పనుల్లో నిమగ్నమవుతున్నారు. వారికి తాగునీరు, వైద్య సదుపాయాలు, నివాస సౌకర్యాలు సరైన విధంగా లేకపోవడంతో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. బాల్యం మొత్తం బట్టీల మధ్యనే గడుపుతూ, ప్రమాదకర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ, గనుల శాఖ అధికారులు తనిఖీలు చేయకుండా మౌనం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, శిశు సంక్షేమ శాఖ కూడా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని విమర్శలు వస్తున్నాయి. రాజకీయ అండతో వ్యాపారం? స్థానికంగా ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల అండదండలతోనే ఈ అక్రమ బట్టీలు నడుస్తున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎప్పుడైనా అధికారులు తనిఖీలకు వస్తే, వ్యాపారస్తులు వెంటనే నాయకులకు ఫోన్ చేసి ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. కొంతమంది అధికారులు కూడా లంచాలకు లోబడి ఈ వ్యవహారాన్ని పట్టించుకోకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ బట్టీలను మూసివేయాలి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి కార్మికులకు కనీస వసతులు కల్పించాలి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ముగింపు ఖమ్మం రూరల్ మండలంలో ఇటుక బట్టీల అక్రమాలు రోజురోజుకీ పెరుగుతుండగా, అధికారుల నిర్లక్ష్యం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. "చీకటి మాఫియా"లా మారిన ఈ వ్యవస్థను అదుపులోకి ఇప్పుడు అధికారులకు పెద్ద సవాలుగా మారింది.

## రాంరెడ్డిపల్లిలో వామపక్ష నేత హౌస్ అరెస్ట్



**మర్రిగూడ మార్చి 26 అక్షర రేఖ** మర్రిగూడ మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో వామపక్షవాది, సీనియర్ నాయకుడు సాలూవోజు రామలింగా చారిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. స్థానిక పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశముందని భావించిన మర్రిగూడ పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యపై వామపక్ష నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యగా దీన్ని అభివర్ణిస్తూ, వెంటనే హౌస్ అరెస్ట్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నామని పోలీసులు తెలిపారు. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు

## చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు భద్రత సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



**చింతపల్లి మార్చి 26 (అక్షర రేఖ)** చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ప్రచారం 2026" కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం వంటి భద్రతా చర్యలను పాటించాలని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి సూచించారు. అలాగే సైబర్ నేరాలపై కూడా ప్రజలకు ఉండాలని, అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింకులు నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వాహనదారులు పాల్గొని అవగాహన పొందారు.

# బాలల పరిరక్షణ మనందరి బాధ్యత





తీదేడు గ్రామంలో "మిషన్ వాత్సల్య పథకం"పై అవగాహన కార్యక్రమం

**తీదేడు, మార్చి 26 (అక్షర రేఖ ):** బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తీదేడు గ్రామ సర్పంచ్, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "మిషన్ వాత్సల్య పథకం"పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల బాలికలను అన్ని రంగాలలో ప్రోత్సహించేందుకు సమాజం మొత్తం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి బాలుడు పాఠశాలకు వెళ్లేలా చూడటం, బాల కార్మికత్వాన్ని నిర్మూలించడం, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా కాపాడటం సమాజం కర్తవ్యం అని అన్నారు. అలాగే, బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు, ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గోవర్ధనాచారి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి, ఐసిపిఎస్ సభ్యులు రాము, అంగన్వాడి సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం




**జిన్నారం మండలం మార్చ్ 26 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మండల కేంద్రంలో ఎంతో అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతూ ప్రతి ఒక్కరు స్వామి కళ్యాణోత్సవం పాల్గొనాలని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి భగవంతుని ఆశీర్వాదం ఆయన కృప ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కాగలరని మనస్పూర్తిగా ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్న ఉత్సవ కమిటీ కార్యనిర్వహణ అధికారి శశిధర్ చైర్మన్ ఆంజనేయులు డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి గోకర్ వెంకటేష్ గౌడ్‌దతోట లక్ష్మీ సంజీవ అర్చకులు లక్ష్మణ చార్యులు తదితరులు శ్రీరాముని వేడుకలు ఎంతో పవిత్రంగా నిర్వహించడం జరుగుతున్నామని అని చైర్మన్ ఆంజనేయులు అన్నారు శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని,ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని ఉత్సవ కమిటీ ఆకాంక్షించారు.

## ధర్మ బిక్షం పేదల పక్షం 15వ వర్ధంతి సందర్భంగా నివాళులు



**మర్రిగూడ, మార్చి 26: అక్షర రేఖ** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవప్రదంగా స్మరించారు. ఈ సందర్భంగా గీత పనివార్ల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎరుకల నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ, ధర్మ బిక్షం నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని తెలిపారు. విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసి, పేద ప్రజల పెన్నిధిగా నిలిచారని కొనియాడారు. అలాగే ఆయన శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గీత కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ధర్మ బిక్షం కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన ఆశయాలతో ప్రేరణ పొందిన వేలాది మంది విద్యార్థులు, యువకులు కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, సిపిఐ మండల నాయకులు అయితగోని వెంకటయ్య, వేముల సత్తయ్య, కర్నాటి అంజయ్య, ఎరుకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు జిల్లాల కబడ్డీ పోటీలను సందర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,

డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి పట్టణంలో శ్రీ రామ నవమి సందర్భంగా జరుగుతున్న నాలుగు జిల్లాల కబడ్డీ పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ సందర్శించారు. ఈసందర్భంగా కబడ్డీ పోటీల నిర్వాహకులు వారిని శాలువతో ఘనంగా సన్మానించారు..అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ఆకర్షించడం,ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, సంప్రదాయ క్రీడలైన కబడ్డీని భవిష్యత్ తరాలకు అందించడం అనేది చాలా ముఖ్యమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహాన్ని మానసిక పునరుత్తేజాన్నీ నింపుతాయని,యువతలో ఏకత్వ భావనను పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల ద్వారా క్రీడల్లో రాణించే యువత టాలెంట్‌ను గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు..

## ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఆత్మీయ ఆతిథ్యం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి నివాసంలో తేనేటి విందు



**గుమ్మడిదల మున్సిపల్ మార్చ్ 26 (అక్షర రేఖ న్యూస్)**గుమ్మడిదల మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు ని, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని స్థానిక నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి దంపతులు తమ నివాసంలో 'తేనేటి విందు' ఏర్పాటు చేసి ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభం చేసిన సర్పంచ్...



**దోమకొండ– మార్చి 26 అక్షర రేఖ న్యూస్:** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సీతారాంపల్లి గ్రామంలో గురువారం నిధులో మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ వెన్నెల భానుశ్రీ సిద్దరములు చేశారు .కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ వెన్నెల భానుశ్రీ సిద్దరములు , ఉపసర్పంచ్ జాలిగామ స్వామి, పంచాయితీ కార్యదర్శి సౌందర్య , మాజీ దోమకొండ జడ్పీటీసీ తిర్మలగౌడ్ , బీబీపేట వైస్ ఎంపీపీ కాపేర రవీందర్ రెడ్డి , దోమకొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతరాం మధు జాలిగామ రాజు,మాజీ సర్పంచ్ నాంపల్లి , మాజీ ఉపసర్పంచ్ స్వామి , పాలక వర్గ సభ్యులు రమేష్, పుట్ట రాజు, ప్రవీణ్, సరోజన, రుచిత , మల్లవ్వ, దేవవ్వ , గ్రామస్తులు మరియు, ఉమడి దోమకొండ మండల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# హైకోర్టు ప్రెసిడెంట్ ఎన్నికల్లో ఓటుహక్కునువినియోగించుకున్న

హైకోర్టు అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్

**పటాన్చెరు మార్చ్ 26 (అక్షర రేఖ న్యూస్)** హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఎన్నికలు న్యాయవాద వర్గాల్లో అత్యంత కీలకమైనవిగాభావించబడుతున్నాయి. ఈ ఎన్నికల ద్వారా సంఘానికి నాయకత్వం వహించే ప్రతినిధులను ఎన్నుకోవడం మాత్రమే కాకుండా, న్యాయవాదుల సమస్యలు, సంక్షేమం మరియు వృత్తిపరమైన అభివృద్ధికి దారితీసే నిర్ణయాలు తీసుకునే బాధ్యత కూడా నిర్ణయించబడుతుంది. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ ఐలాపూర్ మాణిక్ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నారు. ఓటు వేయడం ద్వారా న్యాయవాదుల ఐక్యతకు, ప్రజాస్వామ్య విలువలకు తన మద్దతును తెలియజేశారు.అదేవిధంగా, న్యాయవాదుల దీర్ఘకాల పోరాట ఫలితంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ బిల్లు ద్వారా న్యాయవాదులకు రక్షణ కల్పించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు





పడినందుకు సహచర న్యాయవాదులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, న్యాయవాదుల ఐక్యత, పట్టుదల, పోరాటమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. ఎన్నికల్లో చురుకైన భాగస్వామ్యం మరియు హక్కుల సాధనలో నిరంతర కృషి ద్వారానే న్యాయవ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఒక వైపు బాధ్యతాయుతంగా ఓటు హక్కును మరో వైపు సాధించిన విజయాలను సంబరంగా జరుపుకోవడం ద్వారా న్యాయవాదుల ఆత్మవిశ్వాసం మరియు ఐక్యత మరింత పెరుగుతుందని స్పష్టం చేశారు.

## ఏటీఎం సెట్టర్ ఏడు గంటలకు తాళం వేసుకున్న బ్యాంక్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్న ప్రజలు




**యాచారం మార్చి 26 అక్షర రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని యాచారం మండలంలో మాల్ గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఎటిఎం స్వెటర్ ఏడు గంటలకు తాళం వేసుకున్న బ్యాంకు సిబ్బంది అవస్థలు పడుతున్న ప్రజలు. మాల్ యూనియన్ బ్యాంక్-చావీ కు గత కొద్ది రోజులు బ్యాంకు మేనేజర్ తన ఇష్టం వచ్చినట్టుగా సమయం సందర్భం లేకుండా ఏటీఎంకు సాయంత్రం 7.కాక ముందే తాళం వేసుకొని పోయి ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నాడు అని ప్రజలు అనుకుంటున్నారు. ప్రజలు తమ అవసరాలకు డబ్బుల కొరకు -చావీ తాళం వేయడం చూసి వెనుదిరిగిపోవడం జరుగుతుంది ఇలాంటి పరిస్థితి వస్తే ఎట్లా మాల చుట్టుపక్క ప్రాంతం వాళ్లు తిరిగి వెళ్ళిపోతున్నారు ఇలా కాకుండా ఇంతకుముందు ఏ పద్ధతిలో ఉంచారో అలానే ఉంటే మంచిదని అందరూ అనుకుంటున్నారు

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

బిబిబిబయ్యారం



**బయ్యారం అక్షర రేఖ మార్చి 26** మండల ప్రజలకు అలర్ట్.. మహబూబాబాద్ జిల్లా::: ఈ నెల 28న జరగనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ తిరుపతి పిలుపునిచ్చారు,,బయ్యారం మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ఒక మంచి అవకాశం లభించింది,,, ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా, రాజీ పడదగ్గ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని బయ్యారం ఎస్ఐ తిరుపతి కోరారు,,,కేసుల పరిష్కారం: కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గించుకోవడానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం. రాజీ మార్గం: సివిల్ మరియు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను ఇరువర్గాల అంగీకారంతో ఇక్కడే ముగించుకోవచ్చు. సమయం ఆదా: ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఈ వేదిక ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుంది. ఎస్ఐ తిరుపతి గారి మాటల్లో...."కోర్టుల్లో కేసులు ఉన్నవారు అనవసరమైన ఖర్చులు, సమయం వృధా చేసుకోకుండా... లోక్ అదాలత్‌లో పాల్గొని తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, కేసుల భారం నుండి విముక్తి పొంది, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరారు....

## ప్రారంభమైన ఎస్. బి.ఐ. టి ఆరోహన్ 2026 వేడుకలు







**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** స్థానిక ఎస్. బి.ఐ. టి కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఆరోహన్ 2026 గోడ పత్రిక ఆవిష్కరణతో ప్రారంభమైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం విద్యార్థులు అధ్యాపకుల ఆటపాటలతో లాంఛనంగా వేడుకలు ఆరంభించినట్లు తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే అనవాయితీకి కొనసాగింపుగా ఈ సంవత్సరం కూడా ప్రాజెక్ట్ ఎక్స్ పో, టెక్నికల్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించబోతున్నట్లు కృష్ణ తెలిపారు. టెక్నికల్ ఫెస్ట్ విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలు మరియు భవిష్యత్తును మెరుగుపరచే ఒక మంచి వేదిక అని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా॥జి. ధాత్రి తెలిపారు.విద్యార్థులలోని శారీరిక మానసిక వికాసానికి, సృజనాత్మకతను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు సైతం ఉత్సాహంగా ఆట పాటలలో పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చినట్లు కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీచైతన్య తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 3,4 తారీఖులలో ఆరోహన్ 2026 నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. 3వ తారీఖున ప్రాజెక్ట్ ఎక్స్ పో తో పాటు టెక్నికల్ ఈవెంట్స్ నివరహించి 4వ తారీఖున సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి విభాగం నుండి వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస్ రావు, డా॥ ఏ. వి. వి.శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి మహోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ అంకిత్‌లి

**భద్రాద్రి జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** శ్రీరామనవమి మహోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లు మరియు ట్రయల్ రన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిమిషానికో ప్రణాళిక (మినిట్ టు మినిట్ షెడ్యూల్) ప్రకారం అధికారులు సమీక్షించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ వద్ద దిగిన ప్రాంతం నుండి ఐటీసీ గెస్ట్ హౌస్ వరకు, అక్కడి నుండి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గాలను, దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు నిర్వహించనున్న భూమి పూజా కార్యక్రమాన్ని, అనంతరం మిథిలా స్టేడియంలో జరుగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా భక్తుల రద్దీ, వీఐపీ కదలికలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు. అన్ని మార్గాల్లో బ్యారికేడ్లు, సెక్యూరిటీ చెక్‌పోస్టులు, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా మిథిలా స్టేడియంలో ఎస్ఎల్ఆర్ (సెక్యూరిటీ లియాజన్ రివ్యూ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది వివిధ శాఖల అధికారులకు తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలు, సమన్వయం,



అత్యవసర పరిస్థితుల్లో చేపట్టవలసిన చర్యలపై విపులంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శ్రీరామనవమి మహోత్సవాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండి, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు అధికారులు కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, భక్తులు పోలీసు సూచనలు పాటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ ఐ ఆధ్వర్యంలో సామ్రాట్ అశోకుడి 2330వ జయంతి వేడుకలు

అశోక చక్రవర్తి జయంతి (యుద్ధం నుండి ధర్మం వైపు మారిన మహా చక్రవర్తి స్మరణ



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** బౌద్ధ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా దేశ సరిహద్దులు దాటించి ప్రపంచ వ్యాప్తి చేసిన మహనీయుడు "సామ్రాట్ దమ్మ అశోక చక్రవర్తి" 2330 వ జయంతి వేడుకలులి ఖమ్మం లోని చీ7 బిఎస్ఐ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం .చీ7 ఖమ్మం మామిళ్లగూడెంలో, ఘనంగా నిర్వహించడం జరిగింది. లిబౌద్ధ అభిమానులు, అంబేద్కర్ అభిమానులు, బహుజన సంఘ నాయకులు మరియు సమసమాజ ఆశయ సాధకులు అందరూ పాల్గొని అశోక్ చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ కొనియాడారు,ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆసిఫ్ అలీ లాలా,బసవయ్య ,సుధా రాణి ,గురుమూర్తి ,జానీ ,సత్యం ,వెంకట్ ,పమ్మి రవి ,గిరి,పాగి వెంకన్న, మహేందర్ ,సాయికుమార్ ,నాగేశ్వర్రావు,రమేష్ , తదితరులు పాల్గొన్నారు

## గోడుకొండ్లలో కంటి వైద్య కేంద్రం ప్రారంభం



**చింతపల్లి మార్చ్ 26 (అక్షర రేఖ)** చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో "99 రోజుల ప్రజా ప్రభుత్వం" ప్రణాళికలో భాగంగా ఈరోజు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రం నుంచి స్పెషలిస్ట్ డాక్టర్ మేడం సరిత, సహా ఇతర వైద్యులు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ వెంకయ్య ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి వైద్య కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ వంశీ కృష్ణ ఎంఎస్ఆర్ రవి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



**యాచారం మార్చి 26 అక్షర రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులు లబ్ధిదారులు. పోల్కంపల్లి గ్రామానికి చెందిన పంది అందాలు కి.50.500/బిఎల్లమ్మ తండా గ్రామానికి చెందిన సపవట్ కవిత కి 60000/. నల్లవెల్లి గ్రామానికి చెందిన దేరంగుల సప్న కి 60 000/. యాచారం గ్రామానికి చెందిన ఆనంద్ రెడ్డి కి 60000/. తమ్ములోని గూడెం గ్రామానికి చెందిన డెంది సూర్య కళ కి 50,000/. అబ్దుల్లాపూర్మెట్ గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డికి 60000/. రూపాయల మంజూరైన చెక్కులను ఈరోజు లబ్ధిదారులకు మర్రి నిరంజన్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఫులే-అంబేద్కర్ జయంతి వేడుకల పోస్టర్ విడుదల

జిల్లా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.ఏ.ఎస్.



**ఖమ్మం జిల్లా బ్యూరో, అక్షర రేఖ న్యూస్, మార్చి 26** ఖమ్మం: ఫులే-అంబేద్కర్ జయంతి వేడుకల పోస్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఐ.ఏ.ఎస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆమె అందరినీ కోరారు. ఫూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం మాట్లాడుతూ, ఫులే-అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని వాడ వాడనా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో వేడుకలు జరుగుతాయి అని సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో దామాల సత్యం, సంఘం కార్యదర్శి వరద సాయికుమార్ పాల్గొన్నారు. ఈ వేడుకలు బహుజన సమాజంలో సామాజిక స్పృహను మరింత పెంచి, మహనీయుల ఆదర్శాలను యువతకు చేర్చడంలో ఉపయోగపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

## ఆధ్యాత్మిక తా కు నిలువెత్తు నిదర్శనం శ్రీరామాలయ మహోత్సవం



**యాచారం మార్చి 26 అక్షర్ రేఖ విలేఖరి ఎం జె** మన లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతం శ్రీరామ నగర్ కాలనీలో నిర్మాత మా వుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ నిర్మాణంలో భాగంగా ఈరోజు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట ధ్వజ పుణ్య కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఆధ్యాత్మికంగా అనిపించింది ఈ పవిత్ర కార్యక్రమాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తూ సమాజంలో ఐక్యతను ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి వీగా ఉంటాయి ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొనాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించిన దేవస్థాన నిర్మాణ కమిటీ వారికి కాలనీ సంక్షేమ సంఘానికి కాలిని వాసులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు వారు చేసిన కృషి అభినందనీయం భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ఆశిస్తున్నాను రఘువీరారెడ్డి చైర్మన్ చారి ట్రబుల్ ట్రస్ట్ సీనియర్ నాయకులు బి ఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్

## ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**యాచారం మార్చి 26 అక్షర్ రేఖ విలేఖరి ఎం జె** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఈరోజు గ్రామం లోప్రభుత్వం చేపట్టిన 99వ రోజుల ప్రణాళికలో భాగంగా. +ూజ్ హాస్పిటల్ లో జూష్ట్రషి.ఎష్ట్రషి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ప్రజలు భారీ ఎత్తున హాజర్. రోగులకు వైద్యం అందించి ఏది ప్రజా ప్రభుత్వం లో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చెప్పారు ఈ కార్యక్రమంలో యాచారం గ్రామ సర్పంచి అనిత శరణం. వార్డు సభ్యులు డాక్టర్లు నవీన్ కుమార్ ప్రియాంక మోహన్ వివిధ గ్రామాల ఆశా వర్కర్లు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

అక్షర రేఖ
శుక్రవారం 27 మార్చి 2026

# ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా మంత్రి తుమ్మల కి వినతిపత్రం అందించిన మాజీ సింగిల్ విండో చైర్మన్

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బయ్యారం మండలానికి ఐదు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరు

రేపు కస్తూరినగరం, రామచంద్రాపురంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం (అక్షర రేఖ) మార్చి 26** బయ్యారం మండలంలోని మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు,, రైతులు పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు చేసినప్పటికీ, కొనుగోలు కేంద్రాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆయన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత & వస్త్ర శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి అధికారికంగా వినతిపత్రం అందజేశారు,, రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవడం, దూర ప్రాంతాలకు తరలించాల్సి రావడం వల్ల రవాణా భారంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించి, బయ్యారం మండలంలో తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు,,, ఈ విజ్ఞప్తికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక్క బయ్యారం మండలానికే ఐదు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను మంజూరు చేయడం జరిగింది,,, మండల పరిధిలోని బయ్యారం, ఉప్పలపాడు, రామచంద్రాపురం, కంభాలపల్లి, కస్తూరినగరం గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు,,, అతి త్వరలో వెంకటాపురం కొత్తపేట మంజూరు అవుతాయి దీంతో రైతుల్లో ఆనందం నెలకొంది,,,, రైతు సమస్యలపై పట్టుదలతో పని చేస్తే ఫలితం ఎలా వస్తుందో చూపించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ ని రైతుకు గిట్టు బాటు ధర రావాలంటే మాటలు కాదు, మంత్రి వరకు ఫైల్ తీసుకెళ్లే నాయకత్వం ఉండాలనే విషయాన్ని మూల మధుకర్ రెడ్డి మరోసారి నిరూపించారని కాంగ్రెస్ శ్రేణులు, రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ నెల 27 తేదీన ప్రారంభం కానున్న కొనుగోలు కేంద్రాలు: మధ్యాహ్నం 3:00 గంటలకు కస్తూరినగరం సాయంత్రం 4:00 గంటలకు రామచంద్రాపురం ఈ రెండు గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు,, వారితో పాటు ఏఎంసీ చైర్మన్ రాంబాబు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొననున్నారు,,,, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు....



## వైభవోపేతంగా శ్రీరామ కథ పారాయణం



**రాయికల్ ప్రతినిధి మార్చి 26 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గల దుర్గామాత మండపంలో బుధవారం రాత్రి తెలుగు తేజం అవార్డు గ్రహీత కనికరపు వీరస్వామి ఆధ్వర్యంలో శ్రీరామ కథ పారాయణం వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా గ్రామ సర్పంచ్ దిండిగాల గంగు-రామస్వామి గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీరామ కథ పారాయణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన నట సామ్రాట్ అవార్డు గ్రహీత బొమ్మిడి నరేష్ పాల్గొని శ్రీరామ కథ పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... శ్రీరామ కథ పారాయణం అత్యంత పుణ్యప్రదమైనదని, మనసు ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని,ధర్మ మార్గంలో నడిపే శక్తిని ఇస్తుందని ప్రబోధించారు. రామాయణాన్ని పారాయణం చేయడం వల్ల కష్టాలు తొలగిపోయి కార్యసిద్ధి కలుగుతుందని, పాపాలు నశించి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కారణజన్ముడు తులసీదాస్ జన్మవిధానాన్ని చక్కగా వివరించారు. జగిత్యాల, అల్లీపూర్, ఉప్పుమడుగు భజన మండలి ఆధ్వర్యంలో భక్త గాన కచేరి నిర్వహించగా గ్రామస్తులు విని తరించి తన్మయులయ్యారు. అనంతరం నిర్వాహకులు గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని, నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి, వార్డు సభ్యులు చెట్లపెల్లి అంజన్న, తోట్ల రాజరెడ్డి, దొమ్మటి లావణ్య, నాయకులు, గ్రామస్తులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) గారు..



**జమ్మికుంట మార్చి 26 (అక్షర రేఖ)** జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న చిన్నారుల యొక్క డాన్స్ మరియు నిత్య ప్రదర్శన ప్రదర్శించినటువంటి చిన్నారులను అభినందించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) గారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఇంట్లో పిల్లలు ఎక్కువగా మొబైల్ కు అంకితమవుతున్నారు కాబట్టి పిల్లలను ఎక్కువగా మొబైల్ వైపు ఆసక్తి చూపెట్టకుండా ఉండాలంటే పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత ఇలాంటి డ్యాన్స్ నృత్య ప్రదర్శన వైపు వారి యొక్క మనస్సు మళ్లించే విధంగా పిల్లలకు అర్థమయ్యేలా అన్ని విధాల పోటీ ప్రపంచంలో ఉండేవిధంగా తమ పిల్లలను తీర్చిదిద్దుకునే బాధ్యత తల్లిదండ్రులదేనని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానచర్యులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో ప్రమాద భీమా చెక్కు అందజేత



**రాయికల్ ప్రతినిధి మార్చి 26 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, రాయికల్ శాఖలో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారురాలు అల్లకొండ జమున ప్రమాదవశాత్తు మరణించడంతో, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా లభించే ప్రమాద భీమా సౌకర్యం కింద నామిని అయిన అల్లకొండ సుధాకర్ (కుమారుడు)కు రూ.1 లక్షల చెక్కును రాయికల్ ఎస్.ఐ. సి.హెచ్. సుధీర్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎస్. మధు, సీనియర్ ఆఫీసర్ జి. రాము, జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సుధీర్ రావు మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపారులు, ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంకు రుణ సేవలు అందిస్తూ, నామమాత్రపు చార్జీలతో ప్రమాద భీమా కల్పించడం ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు. అదేవిధంగా, 24 గంటలపాటు ఏటీఎం సేవల ద్వారా రాయికల్, పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీర్చుతున్నట్లు చెప్పారు. అనంతరం బ్రాంచి మేనేజర్ ఎస్. మధు మాట్లాడుతూ మైక్రో ఏటీఎం, ఏఈపీఎస్ సేవల ద్వారా వినియోగదారులకు సులభంగా నగదు లావాదేవీలు నిర్వహించే అవకాశముందని పేర్కొన్నారు. ఈ-కేవైసీ విధానంతో ఖాతాల ప్రారంభం, తక్కువ వడ్డీ రేట్లతో బంగారు ఆభరణాలపై రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామానికి చేరువగా బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కస్టమర్ సర్వీస్ పాయింట్ల ద్వారా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించినట్లు చెప్పారు. అలాగే, సేవింగ్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన ఫోటోలు, జిరాక్స్ ప్రతులను బ్యాంకులోనే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపార అభివృద్ధి కోసం వ్యాపారులకు రుణాలు, కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై కూడా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. వినియోగదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న పృధ్విరాజ్





**జిన్నారం మండలం మార్చ్ 26 (అక్షర రేఖ న్యూస్)**జిన్నారం మండలం పరిధిలోని గడ్డ పోతారం మున్సిపల్ లోని మాదారంలో 42 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాప నకు, శ్రీ సీతా సమేత శ్రీ రామచంద్రుని క ళ్యాణ మహోత్సవానికి పంచ ముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనకు, శ్రీ సీతా సమేత రామచంద్రుని స్వామివారి క ళ్యాణం కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రతి ష్ఠాపన బి ఆర్ ఎస్ యువజన నాయకుడు పృధ్విరాజ్ పాల్గొనడం జరిగింది గ్రామ పెద్దలు, భక్తజను ల సమక్షంలో ఘనంగా కనుల పండువగా నిర్వహించడానికి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. మాదారంలో కొలువుదీరిన శ్రీ శ్రీ సీతా సమేత రామచంద్రుని ప్రాంగణం పం చముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ మాట్లా డుతూ 42 అడుగుల పంచముఖి హను మాన్ విగ్రహ ప్రతిష్ట, సీతా సమేత శ్రీ రామ చంద్ర స్వామి వారి కళ్యాణం ఒకేసారి జరు పుకోవడం సంతోషంగా ఉందన్నారు. పంచ ముఖి హనుమాన్ కమిటీ సభ్యులు మా ట్లాడుతూ హనుమాన్ విగ్రహం ప్రతిష్టాప నకు ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రముఖులను ఆహ్వానిం చామన్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేస్తామ న్నారు. మూడు రోజుల కార్యక్రమాలను ప్ర తి ఒక్కరు సహకరించి, విజయవంతం చేయాలని ఆ భగవంతుని కృప ప్రతి ఒక్కరికి ఉండాలని మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ అన్నారు

## వంగేటి వెంకట రెడ్డి భౌతిక కాయనికి నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** గురువారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 29 వ వార్డు శ్రీరామ్ నగర్ కి చెందిన వంగేటి వెంకటరెడ్డి ఈ రోజు అనారోగ్య కారణం తో వారి స్వగృహం నందు తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకులు ధ్వారా విషయం తెలుసుకొని వెంకటరెడ్డి స్వగృహం కి వెళ్లి పూలమాల వేసి వారి భౌతికకాయనికి ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి . వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు



ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు 28 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్లెం శేషి రెడ్డి, గుర్రం రాకేష్ రెడ్డి, కొత్తా ఉపేంద్ర రెడ్డి, తిప్పన ఉపేంద్ర రెడ్డి, నాలాబోలు మధుసూదన్ రెడ్డి, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, కొక్కు రాజు, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తో కలసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా

రాయికల్ మండలంలో మహిళ సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్



**రాయికల్ ప్రతినిధి మార్చి 26 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో 20 లక్షలతో రెండు, భూపతి పూర్ గ్రామంలో 20 లక్షలతో రెండు,వడ్డే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి,వడ్డెర కాలనీ లో 10 లక్షలతో ఒకటి,చర్ల కొండాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి మహిళా సంఘం భవనాలకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో 60 కి పైగా మహిళా సంఘం భవనాలు మంజూరు అయ్యాయి. మహిళా సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. మహిళలకు 1300 కోట్ల బ్యాంక్ వడ్డీ ప్రభుత్వం చెల్లించింది. 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, రేషన్ కార్డులు,ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. ఆరోగ్య శ్రీ వైద్యం 10 లక్షల కు పెంచింది. అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాల మంజూరు అయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం ప్రత్యేక శ్రద్ధ ...235 కోట్ల తో 450 పడకల ఆసుపత్రి జగిత్యాల కు మంజూరు అయింది. ప్రభుత్వం తో కలసి పని చేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా..ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వేసవిలో తాగు నీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తో పేదల కళ్ళ లో ఆనందం. రాష్ట్రం లో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా జగిత్యాల కు 3500 మంజూరు అయ్యాయని, రాయికల్ మండలానికి 911 ఇండ్లు మంజూరు అయ్యాయి. రైతు భరోసా, రుణ మాఫీ, వ్యవసాయ యాంత్రీకరణ తో రైతులకు అండగా తెలంగాణ సర్కార్. టాటా కంపెనీ తో కలిసి అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ ఏటీసీ కేంద్రం తో ఏర్పాటు తో వృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యం సాధించి యువత మహిళలు ఉపాధి అవకాశాలు పొందవచ్చు. రాయికల్ పట్టణంలో 7 కోట్ల టెండర్ లు పూర్తి అయ్యాయి అని పనులు జరుగుతున్నాయి అన్నారు. రాయికల్ మండలం లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి తహసీల్దార్ నాగార్జున, ఎంపీవో సుష్మా, ఏఈ ప్రసాద్, ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు గ్రామ, మండల నాయకులు, అధికారులు, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 26** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి పట్టణంలో యువజన కాంగ్రెస్ నాయకుడు వాక శ్రీనాథ్ తండ్రి వాక రంగారావు ఇటీవల మరణించారు.. విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోడెపోంగు వెంక మాతృమూర్తి సోడేపొంగు మహాలక్ష్మి గారి చిత్ర పటానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

## గేమ్ ఛేంజర్ గా డీలిమిటేషన్

**హైదరాబాద్ :** దేశంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ నియోజకవర్గాల పునర్విభజన చేసిన తర్వాతే వచ్చే ఎన్నికలు జరుగుతాయని కేంద్రం క్లారిటీ ఇస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన అనేది కేవలం భౌగోళిక సరిహద్దుల మార్పు మాత్రమే కాదు, అది రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసే గేమ్ ఛేంజర్ . 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన, 2029 ఎన్నికల నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్న కేంద్ర ప్రభుత్వ యోచన ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 26 ప్రకారం సీట్ల పెంపుదల అంశం మళ్లీ తెరపైకి రావడంతో, ఏ ప్రాంతానికి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ పార్టీకి లబ్ధి చేకూరుతుంది? అనే విశ్లేషణలు మొదలయ్యాయి. పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ స్థానాల సంఖ్య ప్రస్తుతం ఉన్న 175 నుండి 225కు, తెలంగాణలో 119 నుండి 153కు పెరగాల్సి ఉంది. అంటే ఏపీలో అదనంగా 50 స్థానాలు, తెలంగాణలో 34 స్థానాలు కొత్తగా రానున్నాయి. అయితే, రిపోర్టుల ప్రకారం ప్రతి రాష్ట్రంలో 50 శాతం మేర సీట్లు పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలు వస్తున్నాయి. అదే జరిగితే ఏపీలో సీట్ల సంఖ్య 260 దాటవచ్చు, తెలంగాణలో 180కి చేరుకోవచ్చు. ఈ పెరుగుదల రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది కానుంది.తెలంగాణ విషయానికి వస్తే, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాల్లో అత్యధిక సీట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్ వంటి నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య భారీగా ఉంది. పునర్విభజన జరిగితే ఈ ఒక్కో నియోజకవర్గం రెండు లేదా మూడు కొత్త సీట్లుగా విడిపోయే ఛాన్స్ ఉంది. దీనివల్ల రాష్ట్ర రాజకీయం మరింతగా పట్టణ ప్రాంతాల ఓటర్లపై ఆధారపడే పరిస్థితి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సీట్ల పెరుగుదల తక్కువగా ఉంటే, అధికార పీఠం దక్కించుకోవడంలో అర్బన్ ఓటింగ్ అత్యంత కీలకం కానుంది.ఏపీలో సీట్ల పెంపు ప్రాంతాల వారీగా తీవ్ర ప్రభావం చూపనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో జనాభా సాంద్రత ఎక్కువగా ఉండటంతో, అక్కడ సీట్ల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు వంటి నగరాల పరిధిలో కొత్త నియోజకవర్గాలు పుట్టుకొస్తాయి. దీనికి భిన్నంగా రాయలసీమలో జనాభా పెరుగుదల రేటు తక్కువగా ఉండటంతో, అక్కడ సీట్ల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగకపోవచ్చు. ఇది అసెంబ్లీలో రాయలసీమ ప్రాంతం యొక్క రాజకీయ బలాన్ని కొంత తగ్గించే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.సీట్ల సంఖ్య పెరగడం వల్ల రాజకీయ పార్టీల్లో కొత్త తలనొప్పులు మొదలవుతాయి. నియోజకవర్గాల పరిధి తగ్గడం వల్ల స్థానిక నాయకత్వం బలం పెరుగుతుంది. పెద్ద నియోజకవర్గాల్లో ఇద్దరు ముగ్గురు బలమైన నేతలు ఉన్న చోట, సీట్ల పెంపు వల్ల గ్రూపు తగాదాలు తగ్గే అవకాశం ఉన్నా, కొత్తగా ఏర్పడే స్థానాల్లో తమ వర్గాన్ని నిలబెట్టుకునేందుకు అగ్రనేతలు పోటీ పడతారు. అలాగే, మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తే, పెరిగిన సీట్లలో అధిక భాగం మహిళలకు కేటాయించాల్సి ఉంటుంది.

# సొంతింటి కలకు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి
ప్రతి మండలంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక
కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ
ఇండ్ల గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి
అధికారులు నిర్మాణాల పురోగతిని
నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా గ్రామంలో
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో
తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి- 26** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఇస్లావత్ తండా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 802 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 736 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో, కొన్ని గృహ ప్రవేశాలకు సిద్దంగా, రూఫ్ స్థాయి, లేంటల్ స్థాయి, బేస్మెంట్ స్థాయిలలో ఉన్నాయని తెలిపారు. పునాది పూర్తయిన తర్వాత, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్దం చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని, ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించుకోవాలని, దశలకు అనుగుణంగా బిల్లు వస్తున్నాయి కాబట్టి నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి లబ్ధిదారు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, హౌజింగ్ డిఇ జగ్రాం, ఏఇ నవ్య, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గత సర్కార్ తప్పిదాలను సరిచేస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించక పోవడంతో పేదల వైద్యంపై ప్రభావం పడుతోందన్న ప్రచారంలో నిజం లేదని సీఎం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నెలకు రూ.52 కోట్ల ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ప్రతీనెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం**

గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందని సీఎం ఆరోపించారు. రూ.2046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని, టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లట్లేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచామని, టీచింగ్ కాలేజీల నిర్వహణ, గ్రూప్ 1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువచ్చామని వివరించారు.

**సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తాం**

విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను తమ ప్రభుత్వం ఉపయోగించుకోవాలని ఆలోచిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా



ఆస్పత్రి నిర్మిస్తున్నామని, ఉస్మానియా ఆస్పత్రి పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ప్రతిరోజు మెడికల్, హెల్త్ విభాగాల్లో సవాళ్లు ఎదురవుతాయని, తమ ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు.

**అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తాం**

విద్యా, పేదల వైద్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. భవిష్యతులో వైద్యశాఖలో సంస్కరణలు తీసుకురాబోతున్నామని, సభలో సభ్యులు ఇచ్చే సలహాలను స్వీకరిస్తామని, విద్య అందుబాటులో ఉన్నా నాణ్యమైన విద్య లేదని పేర్కొన్నారు. పేదల విద్య, వైద్యం విషయంలో ఒక్క రూపాయి కూడా కోత విధించమని, అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు.

"రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు గత ప్రభుత్వం నుంచి వచ్చాయి. ఆ భారాన్ని మోస్తూనే రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. గత ప్రభుత్వం నుంచి మాకు వారసత్వంగా వచ్చిన భారం రూ.600.27 కోట్లు. అందులో ప్రభుత్వం ఆస్పత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇప్పటివరకు రూ.2408.51 కోట్లు మన ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు చెల్లించాం. ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించాం. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చాం. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి జరిగింది. సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎలా దుర్వినియోగం జరిగిందో విచారణ జరుగుతోంది" – రేవంత్ రెడ్డి, సీఎం

# ఘోర బస్సు ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

బస్సు, టిప్పర్ లారీ పూర్తిగా కాలిపోయాయి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.



**రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా**

మార్కాపురం బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఆంధ్రప్రదేశ్?లోని మార్కాపురం జిల్లాలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బాధితులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షల ఎక్స్?గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ఇవ్వనున్నట్లు మోదీ స్పష్టం చేశారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఆయన అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై సమాచారం తెలుసుకున్నారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ఈ బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి బయలుదేరి నెల్లూరుకు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**విచారం వ్యక్తం చేసిన మంత్రి లోకేశ్**

బస్సు ప్రమాదంపై మంత్రి లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రయాణికులు మృతి చెందడం తీవ్రంగా కలచి వేసిందని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

బస్సు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్? రెడ్డి స్పందించారు. ప్రమాదంలో పలువురు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనా స్థలిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన కారణాలను ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆరా తీస్తున్నారు. క్షతగాత్రులను తక్షణమే వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. దీంతో సహాయక చర్యలను అధికారులు ముమ్మరం చేస్తున్నారు.

**ప్రమాదంలో మృతి చెందిన వారు**

అంబటి అనిల్ (26), కుమారుడు అంబటి లియో (5 నెలలు), బండారి పద్మ (28), ముత్తంగి వెంకటేశ్వర్లు (45), తమ్మశెట్టి పిచ్చమ్మ, తమ్మిశెట్టి రుక్మిణి, ఉప్పు రమాదేవి, పొదిలి మహేంద్ర, ఎన్.ప్రభావతి (36), కత్తి జయరాములు, ఆత్మకోరు చిన్న, దేవేంద్ర రామయ్య, చైత్ర, జ్యోతి

**అసలు ఏం జరిగిందంటే?**

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి ఏపీలోని పామూరుకు వెళ్తోంది. ఈ క్రమంలో ఏపీలోని మార్కాపురం జిల్లా పలకల క్వారీల వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగి మొత్తం కాలిపోయింది. ఇందులో 14 మంది సజీవ దహనమయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. మంటలు చెలరేగడంతో అది గమనించిన 10 మంది ప్రయాణికులు హుటాహుటిన బస్సు నుంచి కిందకు దిగిపోయారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో 28 మందికి గాయాలు కాగా వారిని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ప్రయాణికులు కనిగిరి, పామూరు, కలిగిరి, వింజమూరు వాసులుగా గుర్తించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నెం.గూ=20ఞ0487గా గుర్తించారు. టిప్పర్ చీమకుర్తి నుంచి కంకర్ లోడ్‌తో మార్కాపురం వైపు వెళ్తోంది.

## భూ సంబంధిత సేవలన్నీ ఒకే చోట

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా కనిపించేలా పారదర్శక వ్యవస్థగా పేర్కొన్నారు. ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు వివరించారు. నక్షాలు లేని 5 గ్రామాల్లో రీసర్వే చేసి భూధార్ నంబర్లు ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జతచేయడం ఈ మండలాల్లో అమలు చేస్తున్నట వివరించారు.రిజిస్ట్రేషన్ నుంచి మ్యూటేషన్ వరకు అన్ని సేవలు ఒకే వేదికపై లభించనున్నాయన్నారు. పైలట్ దశ అనంతరం రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రైతులకు సులభతర సేవలు, భూవివాదాల పరిష్కారం దిశగా ఇది కీలక అడుగుగా ప్రభుత్వం చెబుతోంది.

**భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే :**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ (కార్డ్) ద్వారా అందించే సేవలన్నీ కొత్త భూభారతి పోర్టల్ నుంచే అవకాశం ఉంటుంది.

స్థిరాస్తులకు సంబంధించిన స్లాట్ నమోదు, ఈసీ(ఎన్‌కంబ్‌రెన్స్ సర్టిఫికెట్) పొందడం, సర్టిఫైడ్ డాక్యుమెంట్లు లాంటివి సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఏదైనా ఆస్తికి సంబంధించి సర్వే మ్యాప్ కావాలంటే నేరుగా భూ భారతి పోర్టల్?ను ఆశ్రయించవచ్చు

నిషేధిత జాబితాలోని 22ఏ(ప్రభుత్వ భూములు) రిజిస్ట్రేషన్లు కాకుండా అరికట్టేందుకు వీలు కలుగుతుంది.

భూముల సర్వే, సరిహద్దు వివాదాలపై స్పష్టత వచ్చే అవకాశం.

అటవీ, రెవెన్యూ, వక్ఫ్ , ఎండోమెంట్ తదితర ప్రభుత్వ భూములతో సరిహద్దు సమస్యల వివరాలూ ఈ పోర్టల్‌లో పొందవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ స్కీమ్?లకు కూడా ఇది ఉపయోగపడనుంది.

బ్యాంకు లోన్‌లు, తాకట్టు, వ్యవసాయ సంబంధిత అవసరాలకు యాజమాన్య హక్కుల పరిశీలన ఈ పోర్టల్ ద్వారా జరిగే అవకాశం ఉంది.

పూర్తిస్థాయి పోర్టల్‌తో ఇంతవరకు వేర్వేరుగా అమలు అవుతున్న భూముల అన్ని సేవలు ఒకే పోర్టల్ ద్వారా లభ్యం కానున్నాయి.

సాగుభూమి సమాచారం, వ్యవసాయేతర భూమి, భూ సర్వే, మీ భూమి ఎవరి పేరు మీద ఉంది తదితర విషయాలు తెలియాలంటే ఇకపై రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.

## ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావు

-మొదటిపేజీ తరువాయి

ఎంవోయూలు, పెట్టుబడులు, కంపెనీలపై వైట్ పేపర్ విడుదలకు సిద్ధమని, అవసరమైతే షార్ట్ డిస్కషన్‌కు కూడా వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు వరల్డ్ ఎకానమిక్ ఫోరం వంటి వేదికలు రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలో కీలకమని వివరించారు. ప్రపంచంతో అనుసంధానం లేకుండా ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావని, పరిశ్రమలకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు వివరించినప్పుడే పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారని అన్నారు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నారు**

ఎంవోయూలు కుదుర్చుకోవడం మాత్రమే కాకుండా, అవి గ్రౌండింగ్ కావడానికి సమయం పడుతుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంపై అవగాహన లేకుండా కొందరు సభ్యులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అయితే ప్రతి ఎంవోయూను భూమిపై అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, తమ నిబద్ధతపై ఎలాంటి సందేహం అవసరం లేదని స్పష్టం చేశారు. టైర్-2, టైర్-3 పట్టణాల్లో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి చెప్పారు. పదేళ్ల తర్వాత ఎంఎస్ఎంఈ పాలసీ తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. 'టీ-ఫైబర్' ద్వారా లాస్ట్ మైల్ కనెక్టివిటీని దేశానికి ఆదర్శంగా నిలిపామని, రాష్ట్రంలోని రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని వివరించారు.

**68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు వచ్చాయి**

రాష్ట్రానికి మొత్తం రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్? బాబు వెల్లడించారు. దావోస్ పర్యటనల్లో ప్రభుత్వం 44 ఎంవోయూలు కుదుర్చుకోగా, వీటి ద్వారా 68,150 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు లభించాయని అన్నారు. 2024 దావోస్‌లో 18 ఎంవోయూల ద్వారా రూ.40,232 కోట్ల పెట్టుబడులు, 2025 దావోస్‌లో 26 ఎంవోయూల ద్వారా రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వివరించారు. రూ.81,800 కోట్ల పెట్టుబడులతో 6 కంపెనీలకు భూములు కేటాయించగా, దీనివల్ల ప్రభుత్వానికి రూ.1,540 కోట్ల ఆదాయం సమకూరిందని చెప్పారు. మరో 3 కంపెనీలకు రూ.30 వేల కోట్ల పెట్టుబడుల కోసం భూములను గుర్తించినట్లు వెల్లడించారు. నిజామాబాద్ ఐటీ టవర్‌లో 11 కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, 681 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ టవర్‌లో ప్రస్తుతం 276 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. "పెట్టుబడి ప్రకటనల కింద 68,150 మందికి ఉపాధి లభించటానికి సంకల్పిస్తాయి. వైట్ పేపర్ ద్వారా రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి, ఎన్ని రాలేదు, ఎన్ని పక్కన పెట్టారు. అసత్య ప్రచారాలు చేశారు. అన్నీ ఇస్తాం. రాష్ట్రంలో త్వరలోనే స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ ప్రారంభం కాబోతుంది. ముఖ్యమంత్రి చొరవ వల్ల కేంద్రమంత్రి కుమారస్వామి వచ్చి దీనిపై వివరాలు చెబుతారు. టీ-ఫైబర్ ద్వారా లాస్ట్ మైల్ కనెక్టివిటీని దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఇప్పుడు అన్నీ రాష్ట్రాల్లో ఈ విధానం చేయబోతున్నారు. తెలంగాణలోని రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం అందిస్తున్నాం"

## ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై సీఎం ఆరా



**హైదరాబాద్:** ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఈ మేరకు గురువారం(మార్చి 26వ తేదీ) ఎంఎంటీఎస్‌పై సీఎం సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా అధికారులకు అనేక సూచనలు చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని సూచించిన సీఎం.. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని ఈ మేరకు సీఎం పేర్కొన్నారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని.. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలన్నారు.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com